బీఆర్ఎస్‌తోనే పల్లెల అభివృద్ధి

పొన్నారిలో అభివృద్ధి పనులకు భూమిపూజ చేస్తున్న జడ్పీటీసీ రాజు

తాంసి, ఫిబ్రవరి 22 : బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే పల్లెల అభివృద్ధి జరిగిందని జడ్పీటీసీ తాటిపల్లి రాజు, ఎంపీపీ సురకుంటి మంజుల అన్నారు. గురువారం పొన్నారి గ్రామంలో జిల్లా పరిషత్ 15వ ఫైనాన్స్ నిధులతో మురుగు కాలువ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అధినేత పొన్నారి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ముచ్చ రేఖ, మాజీ సర్పంచ్ అండె అశోక్, మాజీ ఎంపీటీసీ గంధం వెంకట రమణ, సొసైటీ డైరెక్టర్ చంద్రన్న, బీఆర్ఎస్ నాయకులు దేవేందర్, లక్ష్మీపతి పాల్గొన్నారు.

కనుల పండువగా శబరి మాతాజీ విగ్రహ ప్రతిష్ఠాపన

శబరి మాతాజీ విగ్రహం వద్ద పూజలు చేస్తున్న భక్తులు

బోథ్, ఫిబ్రవరి 22 : కుచులాపూర్ గ్రామంలోని శ్రీ శబరి మాతాజీ ఆశ్రమంలో గురువారం విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం కనుల పండువగా సాగింది. మూడు రోజుల పూజాది కార్యక్రమం అనంతరం గురువారం తెల్లవారు జామున అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించి ప్రాణపతిష్ఠ గావించారు. వేద పండితులు సదానందశర్మ బృందం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తుల దర్శనం కోసం అనుమతించారు. అమ్మను కొలుస్తూ భజన బృందం భక్తులు గీతాలు ఆలపించారు. కౌఠ(బీ), కన్గుట్ట, పొచ్చెర, ధన్నూర్(బీ), బోథ్, గిర్నూర్, పిప్పరి, తేజాపూర్ గ్రామాల నుంచి భక్తులు తరలి వచ్చారు. దాతల సహకారంతో నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. తెలంగాణ రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్, మాజీ సర్పంచ్ చంద్రమోహన్ ప్రత్యేక పూజలు చేశారు.

రామాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపనకు సర్వం సిద్ధం

- రేపటి నుంచి లక్ష్మీపూర్‌లో ప్రత్యేక పూజలు

లక్ష్మీపూర్‌లో నిర్మించిన శ్రీరామాలయం

ప్రతిష్ఠాపనకు సిద్ధంగా ఉన్న సీతారామ విగ్రహాలు

జైనథ్, ఫిబ్రవరి 22 : లక్ష్మీపూర్‌లోని రామాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపనకు సర్వం సిద్ధమైంది. ఈనెల 24, 25, 26వ తేదీల్లో సీతారాముడు, హనుమాన్, ఇతర విగ్రహాల ప్రతిష్ఠాపనకు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్‌తో పాటు వివిధ జిల్లాలో స్థిరపడ్డ లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన ప్రజలు తరలిరానున్నారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

- బోథ్ ఎంపీపీ తుల శ్రీనివాస్

మాట్లాడుతున్న ఎంపీపీ శ్రీనివాస్

బోథ్, ఫిబ్రవరి 22 : వేసవికాలం మొదలవుతున్న నేపథ్యంలో గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని బోథ్ ఎంపీపీ తుల శ్రీనివాస్ సూచించారు. గురువారం బోథ్‌లోని రైతు వేదికలో పంచాయతీల ప్రత్యేకాధికారులు, కార్యదర్శులు, ఉపాధి హామీ పథకం టీఏలు, ఎఫ్ఏలతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. నీటి సమస్యలు తలెత్తకుండా మరమ్మతు పనులు చేయించాలన్నారు. వ్యవసాయ పనులు దాదాపుగా ముగిసినందున ఉపాధి పనుల కోసం కూలీల హాజరు పెరిగేలా చూడాలన్నారు. నర్సరీల్లో మొక్కల పెంపకాన్ని పర్యవేక్షించాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో రమేశ్, ఏడీఏ శ్రీధర్‌స్వామి, ఏవో వెండి విశ్వామిత్ర, ఎంపీవో మహేందర్‌రెడ్డి, ఏపీవో జగ్దేరావు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

కన్గుట్ట గ్రామంలో యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను గురువారం ఎంపీపీ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. క్రీడలు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీధర్‌రెడ్డి, ఉప సర్పంచ్ రమేశ్, ప్రశాంత్, బుచ్చన్న పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీల నిర్వహణకు సహకరించాలి

పట్నాపూర్ గ్రామంలో నిర్వహించనున్న వాలీబాల్ పోటీలకు సహకరించాలని కోరుతూ గురువారం గిరిజన యువకులు ఎంపీపీ తుల శ్రీనివాస్‌ను కలిశారు. మండల పరిషత్ కార్యాలయంలో కలిసి పోటీల ప్రారంభోత్సవం, ముగింపు కార్యక్రమాలకు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జుగదిరావు, న్యాయవాది పంద్రం శంకర్, శ్రీధర్‌రెడ్డి, మహిపాల్, లింగు, సురేశ్, ప్రశాంత్, బొడ్డు శ్రీనివాస్, భీముడు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణంలో నాణ్యత పాటించాలి

నార్నూర్, ఫిబ్రవరి 22 : సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలని మాజీ ఎంపీపీ మెస్రం రూప్‌దేవ్ అన్నారు. గురువారం మాన్కాపూర్ పంచాయతీ పరిధి లోని రాజుల్‌గూడలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.2 లక్షలు మంజూరయ్యాయన్నారు. రోడ్డు నిర్మాణంలో నాణ్యత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు లోకండే దేవ్‌రావ్, గోవింద్, హైమద్, మోతిరామ్, భీం రావ్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న నాయకులు

క్యాలెండర్ ఆవిష్కరణ

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న సీపీ(ఎంఎల్) నాయకులు

ఇంద్రవెల్లి, ఫిబ్రవరి 22 : మండల కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద సీపీ(ఎంఎల్) రెడ్ స్టార్ పార్టీకి చెందిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. గురువారం అమరవీరుల స్తూపం వద్ద నాయకులు నివాళులర్పించారు. అనంతరం మానవ హక్కుల వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఆత్రం భుజంగ్‌రావ్ సమక్షంలో క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు సైదయ్య, వేముల రాజన్న, రామరావ్, సుశీల, లింబాబాయి, ఓమేశ్ పాల్గొన్నారు.

అడవులతోనే మానవుని మనుగడ

విద్యార్థులకు అడవులపై అవగాహన కల్పిస్తున్న ఎఫ్ఆర్‌వో గులాం మొయినొద్దీన్

ఉట్నూర్ రూరల్, ఫిబ్రవరి 22: అడవులతోనే మానవుని మనుగడ అని ఎఫ్ఆర్‌వో గులాం మొయినొద్దీన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సన్‌షైన్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అడవిని సందర్శించారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్‌వో మాట్లాడుతూ విద్యార్థులు అడవులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అడవిలో జీవిస్తున్న జంతువు సంరక్షణ చర్యలు, వేసవిలో నీటి వసతులు, పక్షుల రకాల గురించి వివరించారు. అదేవిధంగా జంతువులు, పక్షుల సంఖ్య పెరగడానికి గడ్డి ఆవాసాలు ఏర్పాటు చేసే విధానం తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ షబీర్, డిప్యూటీ ఎఫ్ఆర్‌వో ప్రియాంక, ఎఫ్ఎస్‌వో లచ్చన్న, అధికారులు స్వప్నిల్‌కుమార్, సుజాత, విఠల్ పాల్గొన్నారు.

నీటి ఎద్దడిని నివారించాలి

ఉట్నూర్, ఫిబ్రవరి 22 : రానున్న వేసవికాలం దృష్టిలో పెట్టుకొని అధికారులు నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీపీ పంద్ర జైవంత్‌రావ్ అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని మారుమూల గ్రామాలకు నీటి సరఫరా చేయాలన్నారు. ప్రజలకు నీటి సమస్య రాకుండా ముందస్తు జాగ్రత్తగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వేసవిలో 15 రోజుల ఒకసారి రివ్యూ మీటింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో మురళీధర్ శర్మ, ఎంపీవో లింగయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపీపీ పంద్ర జైవంత్‌రావ్

మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడి ఎన్నిక

గుడిహత్నూర్, ఫిబ్రవరి 22 : గుడిహత్నూర్ మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడి ఎన్నిక రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ ద్వారా ఈ నెల 28న నిర్వహిస్తున్నామని ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి, జిల్లా క్రీడల యువజన అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల సిబ్బందితో సమావేశమై ఎన్నికల వివరాలు, నియమ నిబంధనలను వివరించారు. మండల పరిధిలో ఉన్న ఎంపీటీసీ సభ్యులందరి సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎన్నికల హాలును పరిశీలించారు.

విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలి

ఇంద్రవెల్లి, ఫిబ్రవరి 22 : విద్యార్థులు ఇష్టపడి చదవి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో గురువారం నిర్వహించిన వార్షికోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. తన వంతు సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్సీవో గంగాధర్ పాల్గొన్నారు.

బోథ్ ఏఎంసీ చైర్మన్‌ను కలిసిన డీఎంవో


ఏఎంసీ చైర్మన్‌కు మొక్కను అందజేస్తున్న డీఎంవో శ్రీనివాస్

బోథ్, ఫిబ్రవరి 22 : బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన బొడ్డు గంగారెడ్డిని గురువారం జిల్లా మార్కెటింగ్ అధికారి శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలిశారు. మార్కెట్ కమిటీ కార్యాలయంలో కలిసి పూల మొక్కను అందజేశారు. రైతుల సంక్షేమానికి కృషి చేయాలని కోరారు. డీఎంవో వెంట ప్రత్యేక శ్రేణి కార్యదర్శి మనోహర్, జేఎంఎస్ స్వామి, ఆపరేటర్ ముఖీద్ ఉన్నారు.

వెల్లివిరుస్తున్న సామరస్యత

వంటలు చేస్తున్న హిందూ ముస్లింలు

భీంపూర్, ఫిబ్రవరి 22 : పిప్పల్‌కోటి గ్రామంలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో గురువారం హిందూముస్లింలు పాల్గొన్నారు. మహా అన్నదానం కోసం వంటల్లో ప్రతి ఏడాదిలాగే ఈ సారి కూడా ముస్లిం సోదరులు సహకరించారు. తరాలుగా తమ గ్రామంలో హిందూ ముస్లిం పండుగలను పరస్పరంగా సామరస్యంగా జరుపుకుంటున్నామని వైస్ఎంపీపీ గడ్డం లస్మన్న తెలిపారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 22 : పట్టణంలోని శ్రీరామచంద్ర గోపాలకృష్ణ మఠం ప్రాంగణంలో గురువారం విశ్వకర్మ జూడే సుతార్ మరాఠి సమాజ్ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మఠాధిపతి యోగానంద సరస్వతి విశ్వకర్మ చిత్రపటం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు జీ సంతోష్, ప్రధాన కార్యదర్శి విజయ్ గణేశ్, సభ్యులు పాల్గొన్నారు.

సోషల్ మీడియా కన్వీనర్‌గా తరుణ్

చట్ల తరుణ్

బజార్‌హత్నూర్, ఫిబ్రవరి 22: మున్నూరు కాపు సంఘం బోథ్ నియోజక వర్గ సోషల్ మీడియా యూత్ కన్వీనర్‌గా బజార్‌హత్నూర్‌కు చెందిన చట్ల తరుణ్‌ను గురువారం ఎన్నుకున్నట్లు ఆ సంఘం సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. నూతనంగా ఎన్నికైన సభ్యుడిని మండల కేంద్రంలోని మున్నూరు కాపు సంఘం సభ్యులు శాలువాతో సన్మానించారు.

నేడు విశ్వకర్మ యోజనపై అవగాహన సదస్సు

ఎదులాపురం,ఫిబ్రవరి 22: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విశ్వకర్మ యోజన పథకం అవగాహన సదస్సు శుక్రవారం జడ్పీ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ పద్మభూషన్‌రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు నిర్వహించే అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హైదరాబాద్ నుంచి వచ్చిన ఎంఎస్ఎంఈ ప్రతినిధులచే ఉంటుందని పేర్కొన్నారు.

డీఎస్పీకి సన్మానం

డీఎస్పీ జీవన్ రెడ్డిని సన్మానిస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు

ఎదులాపురం, ఫిబ్రవరి 22 : ఆదిలాబాద్ డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఎల్ జీవన్‌రెడ్డిని గురువారం మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజానీ, బీఆర్ఎస్ కౌన్సిలర్లు అలాల అజయ్, రాజు, కోఆప్షన్ సభ్యుడు ఏజాజ్, బీఆర్ఎస్ నాయకుడు శౌకత్ కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. గతంలో ఇక్కడ ఎస్ఐగా పని చేసిన అనుభూతిని గుర్తుచేశారు. అనంతరం శుభాకాంక్షలు తెలిపారు.

మహిళలు అభ్యున్నతి చెందాలి

బజార్‌హత్నూర్, ఫిబ్రవరి 22: మహిళలు అన్ని రంగాల్లో అభ్యున్నతి చెందాలని మహిళా సాధికారత జెండర్ స్పెషలిస్ట్ కృష్ణ వేణి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సహాజ్యోతి సమాఖ్యా సంఘం కార్యాలయంలో (ఐకేపీ) మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళలకు అక్షరాస్యత వల్ల అభివృద్ధి సాధ్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫోక్సోయాక్ట్, గృహహింస, గర్భలింగ నిరోధక నిర్ధారణ చట్టం, సైబర్‌క్రైం, పని చేసే ప్రదేశాలలో లైంగిక వేధింపులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏపీఎం గణేశ్, సీసీ శంకర్, వీవో లీడర్లు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమి పూజ

ఇచ్చోడ(సిరికొండ), ఫిబ్రవరి 22 : సిరికొండ మండలం కన్నాపూర్, మూత్యంపేట్, పోచంపల్లి, లక్ష్మీపూర్, రాజంపేట్, రిమ్మ, లచ్చింపూర్(కే), ధర్మసాగర్, ఫకీర్ నాయక్ తండా, రాంనగర్, భీంపూర్ గ్రామాల్లో గురువారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పర్యటించారు. ఎమ్మెల్యేకు గ్రామస్తులు డప్పు చప్పుళ్లతో ఆహ్వానించారు. ఆయా గ్రామాల్లో సీసీ రోడ్లు, మురుగు కాల్వల నిర్మాణానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ చంద్రకళ, మాజీ సర్పంచ్‌లు రఘురాం, అనిల్, లచ్చు, జయశ్రీ, లక్ష్మి, డిప్యూటీ తహసీల్దార్ ఉపేందర్, ఎంపీడీవో బాల గంగాధర్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఇమామ్, నాయకులు పాల్గొన్నారు.

డీఎంఈని కలిసిన రిమ్స్ డైరెక్టర్

డీఎంఈకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జైసింగ్

ఎదులాపురం, ఫిబ్రవరి 22 : డీఎంఈగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ వాణిని గురువారం రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జైసింగ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే రిమ్స్ మెడికల్ కళాశాల, దవాఖాన, సూపర్‌స్పెషాలిటీకి సంబంధించిన పలు విషయాలను డీఎంఈకి వివరించారు.

సామాజిక సేవ దృక్పథాన్ని అలవర్చుకోవాలి

బెడెన్ పావెల్ దంపతుల చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న డీఈవో ప్రణీత

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 22: విద్యార్థులు చిన్నతనం నుంచే దేశభక్తి, క్రమశిక్షణ పెంపొందించుకొని సామాజిక సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా చీఫ్ కమిషనర్ ప్రణీత అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో థింకింగ్ డే (సమాలోచన దినోత్సవం) ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె హాజరై మొదట స్కౌట్స్ అండ్ గైడ్స్ పతాకావిష్కరణ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సర్వమత ప్రార్థనలో పాల్గొన్నారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ వ్యవస్థాపకులు బెడెన్ పావెల్ దంపతల చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధికి స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణ ఎంతో దోహదం చేస్తుందన్నారు. ఉపాధ్యక్షుడు కాంచన వల్లి రత్నాకర్ మాట్లాడుతూ జిల్లాలో శిక్షణ శిబిరాలు నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు దేవేంద్ర పటాస్కర్, జిల్లా కార్యదర్శి ఎన్ స్వామి, జిల్లా హెడ్ క్వార్టర్ కమిషనర్ పార్థసారిథి, కమిషనర్లు గుండి మహేశ్, ట్రైబల్ వెల్ఫేర్ స్కౌట్స్ ఇన్‌చార్జి యాదవరావ్, జిల్లా జాయింట్ సెక్రటరీ లక్ష్మి, శిక్షణ కమిషనర్ నాగిరెడ్డి, ట్రైనింగ్ కౌన్సిలర్ వినోద్ రెడ్డి, స్కౌట్ మాస్టర్లు, గైడ్ కెప్లెన్లు, వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

వైభవంగా బ్రహ్మోత్సవాలు

స్వామివారి కల్యాణం తిలకిస్తున్న భక్తులు

భీంపూర్, ఫిబ్రవరి 22 : పిప్పల్‌కోటి గ్రామంలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో గురువారం అలువేలుమంగ సహిత లక్ష్మీ వేంకటేశ్వర స్వామి వారి కల్యాణం వైభవంగా నిర్వహించారు. మహా అన్నదానంలో జిల్లా నుంచి కాకుండా మహారాష్ట్ర నుంచి వేల సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. సాయంత్రం శోభాయాత్ర నిర్వహించారు. గోపాలకృష్ణ మఠాధిపతి యోగానంద సరస్వతి, రామకృష్ణ మహారాజ్, వేదపండితులు, తదితరులు పాల్గొన్నారు.

పది విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలి

స్టాక్ రూంను పరిశీలిస్తున్న ఈశ్వరీబాయి

నేరడిగొండ, ఫిబ్రవరి 22 : పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కుమ్ర ఈశ్వరీబాయి ఉపాధ్యాయులకు సూచించారు. గురువారం బుగ్గారం గ్రామంలోని గిరిజన గురుకుల బాలికల కళాశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు భయం వీడి పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. పదో తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించేలా సిద్ధంగా ఉండాలన్నారు. అనంతరం పాఠశాల పరిసరాలను, స్టాక్ రూంను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలన్నారు. గిరిజన ఉపాధ్యాయుల హాజరును పరిశీలించారు. పది, ఇంటర్ విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ముందుగా కళాశాల ఉపాధ్యాయులు ఆమెను శాలువాతో సన్మానించారు. ఆమె వెంట ప్రిన్సిపాల్ కృష్ణ వేణి, వైస్ ప్రిన్సిపాల్ స్రవంతి, మహేశ్వరి, వార్డెన్ అరుణ, ఉపాధ్యాయులు ఉన్నారు.

మావల పార్కును సందర్శించిన శిక్షణ అధికారులు

ఎదులాపురం, ఫిబ్రవరి 22 : మావల పార్కులోని హరిత వనంలో గురువారం శిక్షణ అటవీ రేంజ్ అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్వో గులాబ్‌సింగ్ శిక్షణ అధికారులకు అడవులు, అడవి జంతువుల రక్షణ గురించి వివరించారు. అలాగే వేసవికాలంలో వన్య ప్రాణుల కోసం నీటిని ఏ విధంగా ఇస్తున్నారు తెలియజేశారు. మావల చెరువులో ఉన్న వివిధ రకాల పక్షుల పేర్లు వివరించారు. కార్యక్రమంలో ఎఫ్‌బీవో బీ ప్రశాంత్, డీఆర్‌వో గీత పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న ఎఫ్ఆర్వో గులాబ్‌సింగ్

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

తాంసి, ఫిబ్రవరి 22 : మండలంలోని ప్రజల సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటానని ఎంపీడీవో మోహన్ రెడ్డి అన్నారు. గురువారం ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన మోహన్ రెడ్డిని కప్పర్ల ఎంపీటీసీ భాగ్యల క్ష్మీసంతోష్ మండల కేంద్రంలో ఆయనను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జామిడి ఎంపీటీసీ అశోక్, మాజీ సర్పంచ్ అంటే అశోక్, మాజీ ఉప సర్పంచ్ నరేందర్ పాల్గొన్నారు.

ఎంపీడీవోను సన్మానిస్తున్న నాయకులు

డైరీ ఆవిష్కరణ

ఎదులాపురం, ఫిబ్రవరి 22 : సహకార శాఖ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం డైరీని జాయింట్ రిజిస్ట్రార్ జిల్లా సహకార అధికారి మోహన్ ఆవిష్కరించారు. ఈ మేరకు గురువారం జిల్లా సహకార శాఖ కార్యాలయంలో ఆ సంఘ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సహకార శాఖ ఉద్యోగుల జిల్లా అధ్యక్షుడు ఎడ్ల నవీన్ కుమార్, కార్యదర్శి విక్రాంత్, కార్యాలయ పర్యవేక్షకుడు ఆత్మారాం, సభ్యులు సుజాత, లక్ష్మీ, నితిన్, సంజయ్, ఆశజ్యోతి, రజిత, వినయ్, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

డైరీ ఆవిష్కరిస్తున్న జాయింట్ రిజిస్ట్రార్ జిల్లా సహకార అధికారి మోహన్